# వీడిపోయిన మబ్బుతెరలు



ఎంత ప్రయత్నించినా చంద్రానికి నిద్ర రాలేదు. శాంతికి బదులు అశాంతినే వివిధకోణాల నుంచి చూడగలుగుతున్నాడు. తలిదండ్రుల ప్రేమకు దూరమై, సంఘాన్ని ఎదిరించి సుశీల అనురాగాన్ని సంపాదించాడు. వారి ప్రేమ ఫలితమే ఉయ్యాలలో నిశ్చింతగా నిద్రపోయే రవికాంత్. ఆ [illegible] మూర్తులే అతని దృక్పథంలో అప్పుడప్పుడు మెదులుతూ అశాంతిని ద్విగుణీకృతం చేస్తాయి. భరించరాని ఆవేదనతో సతమత మవుతున్నాడు.

“సుశీలా!” చాలా మెల్లిగా పిలిచాడు చంద్రం.

మంచంకోడుకు తల ఆనించి సొమ్మసిల్లిపడిన సుశీలకు ఆ పిలుపు ఎక్కడో లీలగా వినబడింది. ఉలిక్కిపడి కండ్లు తెరిచింది. కన్నీటి చారలు అస్పష్టంగా అలుముకొన్న ఆ శ్వేతబుగ్గలను

మనసు ఉన్నచోట మమత ఉంటుంది. మమతానుబంధం స్వేచ్ఛ హరిస్తుంది. ప్రేమపాత్రుల క్షేమం గురించిన శంకతో మనసును కలవర పరుస్తుంది. శాంతి నశింపజేస్తుంది. నిరంతరం వేదనకు గురిచేస్తుంది. అలాంటప్పుడు ఒక పర్యాయం గాయపడ్డ హృదయం పొందే క్షోభకు అంతే ఉండదు కదా!

# విడిపోయిన మబ్బు తెరలు

మెల్లగా ప్రశ్నిస్తున్నాడు తన కుష్ఠు హస్తాలతో చంద్రం. ఆ పరిస్థితిలో అంతకన్నా తాను చేయ గలిగింది ఏమీ లేదు. ఆ చేతులపైనే తన చేతు లుంచి భర్త ముఖంలోకి బాధగా చూసింది సుశీల. కళకళలాడే ఆ పూర్ణిమ చంద్రుణ్ణి చాలా కాలం నుండి రాహువు కబళించడానికి ప్రయత్నిస్తున్నాడు. వెన్నెల చిలకరించే ఆ కళ్ళలోని ముసు పటి ప్రశాంతత ఇప్పుడు లేదు. ఆ స్థానంలోనే జాలి, బాధ, గాంభీర్యం అన్నీ కలగాపులగంగా అలుముకొన్నాయి. ఆ కారుణ్యానికి తట్టుకోలేక సుశీల ముఖం అటువైపు తిప్పేసుకొంది.

"సుశీ! ఈ జీవితంలో నేను నీ కివ్వగలిగింది ఒక్క కన్నీరే కదూ?" చివరిమాటలో కొద్దిగా వణుకు, దుఃఖం స్పష్టంగా వినిపించాయి.

సుశీల గభాలున చంద్రం నోటిని మూసింది. "వేళకాని వేళలో అలాంటి అశుభాలు పలకకండి. విలువకట్టని అనురాగాన్నే ప్రసాదించారు."

అడుగడుగునా ఈ జాలిగొలిపే పలుకులు సుశీల కోమల హృదయాన్ని మరింత క్రుంగ దీసేస్తున్నాయి. కానీ, ధైర్యం కోల్పోయిన భర్త దగ్గరనుండి అంతకన్నా తానేమాశించగలదు? కుష్ఠించిన భర్త ముఖాన్ని తన రెండు చేతులతో మెల్లగా నిమురుతూ, "మీరు ధైర్యంగా ఉండండి. త్వరలోనే ఈ జబ్బు మీకు నయమౌతుంది. దీర్ఘరోగంతో వెలిపర్యంతం తీసుకొని, దైవ కృపచే నయమైనవారిని ఎంత మందిని చూడ లేదు! రఘుపతి డాక్టరు తప్పక బాగుచేస్తానని చెప్పాడు. అలా కానిపక్షంలో పట్నం తీసు కెళ్లతాను. మీరేమీ దిగులుపడకండి" అంది.

చంద్రం బాధగా నిట్టూర్చాడు. "సుశీ! ఈ స్వల్పకాలంలోనే ఎంత పెద్దదాని వైపోయావు! ఇంతటి మనోధైర్యం నీకుఉన్నదన్నసంగతి ఇప్పుడే తెలుసుకొన్నాను. అవును. పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఎలాంటివారు కూడా మారిపోతారు."

భర్త మాటలపై ఏలాంటి విమర్శనా చేయక, నెమ్మదిగా లేచి, టేబిల్ మీద ఉన్న సీసాలోని మందు గ్లాసులో పోసి చంద్రంచేత తాగించింది.

"ఇకనైనా మీరువిశ్రాంతిగా నిద్రపోండి. జబ్బు మనిషి మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి." చిన్న బిడ్డను లాలించినట్లు ఉంది ఆ తీరు.

"సుశీలా! నిద్ర పొమ్మంటున్నావు. ఎలా నిద్ర పడుతుంది? కట్టుకొన్న ఆశాసౌధాలన్నీ త్రుటి కాలంతో కూలిపోగా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోమంటున్నావు! నేనూ మానవమాత్రుడినే. భావిజీవితంమీద ఉన్న మమకారం; వెలుగును చూడాలని తాపత్రయపడినా, వర్తమాన నైరాశ్యం అడుగడుగునా కారుమబ్బులా నా మనోవాంఛలపై దట్టంగా కమ్ముకొంటూ, నన్ను కుంగదీసేస్తూంది. సుశీ, ఈ నిరర్థక జీవిని కట్టుకొని, నీవు పొందిన సుఖం ఏముంది, చెప్పు?" భార్య ముఖాన్ని జాలిగా చూశాడు. కానీ, ఆ కారుణ్యాన్ని చూడలేకనో, భర్త మాటలు విన లేకనో, తన మనోగత భావాలను వ్యక్తపరచటానికి మనస్కరించకనో సుశీల తల వంచుకొని నేలవైపు చూస్తూ ఉండిపోయింది.

"సుశీ! బాధపడుతున్నావా?" మెల్లగా అన్నాడు చంద్రం. సుశీల పలకలేదు, ఉలకలేదు. మౌనంగా ఉండిపోయింది.

"ఈ రోగి పలవరింతలు అప్పుడే నీకు విసుగు కలిగించాయా? ఒక్కసారి ఇటు చూడ రావా?" జాలిగా ఉంది ఆ అభ్యర్థన.

అప్పటికీ సుశీల ఏ విధమైన జవాబూ ఇవ్వ లేదు. కనీసం, తలఎత్తి భర్తవైపు చూడనన్నా లేదు. అది నిరసనమా? కాదు. భర్త చూపుల్లోని దైన్యానికి తట్టుకోగల మనోధృతి తనకా సమ యంలో దైవం కొరత చేశాడు.

చంద్రం హృదయాంతరాళంలో ఆలోచనల కెరటాలు ఉద్రిక్తంగా పొంగుతూ, వాటికి ఏ విధమైన రూపకల్పనా ఇవ్వలేక దిగజారి పోతున్నాయి. ఆ దుర్బల హృదయం దేన్ని గురించి కూడా నిశితంగా ఆలోచించలేకపోతున్నది.

కాస్సేపటికి మళ్లీ పిలిచాడు సుశీలను. ఈ మారు సుశీల తలఎత్తి నిశ్చలంగా చంద్రంవైపు చూడసాగింది. ఆ చూపులు దేనికొరకో ఆరాట పడుతున్నాయి.

"సుశీ! రవికాంత్‌ను ఒకమారు ఇలా తీసుకురా. ఎందుకో చూడాలని ఉంది."

నిశ్శబ్దంగా లేచి నిల్చుంది. ఉయ్యాలవైపు నడిచింది. తల్లితండ్రుల మనోవేదనతో తనకు ఏ విధమైన నిమిత్తం లేదన్నట్లు నిశ్చలంగా నిద్రపోతున్నాడు రవికాంత్. తెలియని ఊహా లోకంలో విహరిస్తూ, అప్పుడప్పుడు బుజ్జి పెదవులపై లేవెన్నెల చిలకరిస్తున్నాడు. సుశీల కొంతకాలం పాపవైపే చూసింది. తర్వాత పాపను నిద్రాభంగం కాకుండా అతి జాగ్రత్తగా ఎత్తు కొని భర్త ఒడిలో పడుకోబెట్టింది.

శిథిలమైన ఆలోచనలన్నీ క్షణకాలం మనసు నుండి బలవంతాన నెట్టివేసి, పాపను పదేపదే ముద్దు పెట్టుకుంటున్నాడు చంద్రం. నేత్రాలు ధారాపాతంగా వర్షిస్తున్నాయి. సుశీల గాంభీర్యం, నిగ్రహం క్షణక్షణానికీ తరిగిపోతున్నాయి. ఆ హృదయవిదారకమైన దృశ్యాన్ని ఇక చూడలేక కళ్ళు గట్టిగా మూసుకొంది. కాస్సేపటికి ఎంతో కష్టంతో తన్ను తాను సంబాళించుకొన్నది.

"సుశీ! ఇలా దగ్గరకు వచ్చి కూర్చో. ఏ గడి యకు నా జీవితపు బాట ఏ మలుపు తిరుగు తుందో చెప్పలేను. చెప్పదలుచుకొన్న రెండు మాటలూ అన్నీ సవ్యంగా ఉన్నప్పుడే చెప్పేస్తే, మనస్సులోని ఆరాట కూడా తగ్గిపోతుంది."

సుశీల మారు మాట్లాడక, ఆ మంచంపైనే కొద్ది దూరంలో వచ్చి కూర్చుంది. ఆయాసంతో కొద్దిగా బాధపడినా లేని ఓపిక తెచ్చుకొని, ఏ విధమైన ఉపోద్ఘాతం లేకుండా సూటిగా విషయం ప్రారంభించాడు చంద్రం.

"సుశీలా! మన అనురాగ చిహ్నం రవికాంత్. వీడి ఉజ్జ్వల భవిష్యత్తుకు, మన ఇరువురికీ సమాన బాధ్యతలు, వాంఛలు అన్నీ ఉన్నాయి. కానీ దైవం చిన్నచూపు చూశాడు. మొగ్గగా ఉన్నప్పుడే వెళ్ళిపోతున్నాను. దాని అపూర్వమైన సౌందర్యాన్ని, సౌభాగ్యాన్ని అనుభవించటానికి నోచు కోని అదృష్టహీనుణ్ని. ఆ రెండింటినీ లోకానికి అందజేయగల బాధ్యత నీమీద ఉంచుతున్నాను. ఇకనుంచి తల్లివైనా, తండ్రివైనా సర్వమూ ఈ పసిగందుకు నీవే." ఇక ఆ పైన చంద్రం ఏమీ మాట్లాడలేదు. వణికే చేతులతో రవి కాంత్‌ను ఆమెకు ఇచ్చాడు. ఊహించరాని స్తబ్ధత క్షణకాలం ఆ గదిలో రాజ్యం చేసింది. ఒక వైపు మృత్యుదేవతతో హోరాహోరి పోరాడే భర్త పరి స్థితి; మరోవైపు భర్త అంతిమ వాంఛను ఎంత వరకు తాను సక్రమంగా నిర్వహించి, కృతకృత్యు రాలవుతుందో అని ఆందోళన. ఏటూ పాలుపోక శూన్య హృదయంతో కిటికిలోనుంచి అనంత మైన ఆ ప్రకృతి వైచిత్ర్యాన్ని అతినిర్లిప్తంగా చూస్తూ ఉండిపోయింది. అలా ఎంతకాలం ఉన్నదో ఆ అభాగ్యజీవికి తోచలేదు. చైతన్యం లోకి రాగానే, క్షీణించిన చంద్రకాంతి కారు మబ్బుల్లో కలిసిపోయింది. జగత్తూ, హృద యమూ—రెండూ అంధకారమయాయి.

* * *

బరువుగా రెండు కన్నీటి బిందువులు జీవన గతి వేగాన్ని సూచిస్తూ చెక్కిళ్లపై జారిపో యాయి. భర్త ఆశయాన్ని తానెంతవరకు నెర వేర్చింది? తల్లిగా తన కర్తవ్యాన్ని ఎంతవరకు పాటించింది? బిడ్డకు జన్మ ఇవ్వటంతోటే, తల్లి, తన బాధ్యతలనుండి దూరం కాదు. తన

ఎస్. వనజాక్షి

సంతానానికి సంఘంలో అత్యుత్తమ స్థానాన్ని చూపగలిగిననాడే మాతృత్వం ధన్యత చెందుతుంది. అయితే, దానికి తాను అర్హురాలా? ఎన్నో ప్రశ్నలు తన ఎదట వికృతంగా నిలిచి, పరిహాసం చేస్తున్నట్లు తోచింది. హృదయం విలవిలలాడిపోయింది.

"రవీ!" అస్పష్టంగా తనలో తానే పలికింది. "నాన్నా! నీకేం ద్రోహం చేశాను? కంటికి రెప్పలాగా కాపాడాను. కోరిందల్లా, ఎంత కష్టమైనా క్షణాల్లో చేకూర్చాను. తండ్రిలేని లోటు ఏనాడూ నీవు గ్రహించలేదు. అన్నీ ఇవ్వగలిగాను. కానీ, ఏం ప్రయోజనం? విలువగల సంస్కారానికి తగిన వాతావరణాన్ని మాత్రం ఇవ్వలేకపోయాను. అందుకే సమాజం పరిహసించింది. హృదయం గాయపడింది. తల వంచుకొన్నాను." తెరవెనుక మరుగు పడిన అనేక దృశ్యాలు స్మృతిపథంలోకి ప్రవేశించి మాయమౌతున్నాయి.

ఆ నాడు—అంటే సరిగ్గా అయిదు వసంతాల క్రితం —ఆంధ్రావని అతి ఉల్లాసంగా విజయదశమి జరుపుకొంటూంది. తండ్రిలేని రవికాంత్‌కు తానేలోటూ చేయలేదు. సాయంకాలం నాలుగు గంటలకే ఉత్సవాన్ని చూడటానికి స్నేహితులతో బయటకు వెళ్ళాడు. అంతే. చీకటిపడినా ఇల్లు చేరుకోలేదు. తెలియని ఆందోళనతో మనస్సు తేలిపోతూంది. ఎందుకో ఉదయంనుండి కుడికన్ను అదురుతూంది. అది తనకెంతో అశుభసూచకం. రవి నాన్నగారు పోయేనాడు కూడా ఇలాటి ఆందోళనతోనే బాధపడింది. పండుగనాడు బజారులో ఎక్కువ రద్దీగా ఉంటుంది. ఒకవేళ.... ఛీ. రవి మరీ అంత చిన్నపిల్లవాడు కాడుగా? పన్నెండేళ్ళవాడు. జాగ్రత్తగానే ఉంటాడు. అర్థరహితమైన ఆలోచనా వాహినిలో మునుగుతూ తేలుతూ, ఆవలిదరి చేరుకోలేక, ఇంట్లోకి వాకిట్లోకి అదేపనిగాపచారుచేస్తూంది. ఇంతలో రవి స్నేహితుడు మోహన్ పరుగెత్తుకొంటూ వస్తున్నాడు. ఆయాసంతో రొప్పుతున్నాడు. మనస్సుఎందుకో కీడును శంకిస్తూంది. మాట పెగల లేదు. అచేతనంగా తలుపునానుకొని నిల్చుండిపోయింది తను. కన్నులుమాత్రం ప్రశ్నిస్తున్నాయి కారణమేమిటని.

మోహన్ కాస్సేపటికి చల్లగా చెప్పాడు. "రవికాంత్ ఉత్సవం జరిగేటప్పుడు ఒక వ్యాపారస్తుని జేబు కొట్టాడు. పోలీసులు..." తర్వాత ఏ మాటలూ తన చెవిని సోకలేదు. రెండవ మారు పమ్మెటపోటు తీవ్రంగా తగిలింది. సుశీల చలించలేదు. నిర్వేదంగా నిలుచుండిపోయింది. సుడిగాలిలా ఈ శుభవార్త చుట్టు పక్క ప్రదేశాలకు చిటికెలో పాకింది. అమ్మలక్కలందరూ చక్కటి ప్రదర్శన ఇచ్చారు. బుగ్గలు నొక్కుకున్నారు. కళ్ళతోనే ప్రశ్నించుకొన్నారు. కొందరు యాచించని సానుభూతిని ప్రదర్శించారు. ఇంకొకరు చంద్రం గుణగణాలను పొగిడారు. అలాంటి వాడి కడుపులో ఇలాంటి అప్రయోజకుడు పుట్టాడని ముఖం చేటంత చేసుకొని వక్రంగా విమర్శించారు. ఎవ్వరికీ ఏ విధమైన సమాధానం సుశీల దగ్గర నుండి రాలేదు. చల్లగా జారుకొన్నారు. ఇప్పుడు తను ఒంటరిగా మిగిలింది. కొడుకును చూడాలని ఎలాంటి ఆత్రుత, ఆవేదన తనను ప్రోత్సహించలేదు.

ఆ తర్వాత అన్నీ సక్రమంగా జరిగిపోయాయి. రవిని రాజమండ్రి జూనియర్ సర్టిఫైడ్ స్కూలుకు తీసుకువెళ్ళారు. ఆ వెళ్ళేదినం కూడా రవిని చూడదలుచుకోలేదు. కాఠిన్యానికి మారుపేరు సుశీల అని పలువురు పలికారు. కానీ ఎద తెరిపిలేక, తన హృదయాంతరాళంలో ప్రజ్వరిల్లే అగ్నిజ్వాలకు నిర్వచనం చెప్పగల వ్యక్తి ఎవరు? తన అంతరాత్మ ఒక్కటే.

* * *

గోడ గడియారం కొట్టిన గంటల చప్పుడుకు సుశీల ఉలిక్కిపడి, స్మృతి మందిరంలోనుండి ఒక అడుగు ముందుకు వేసింది. భూతకాలానికి అభిన్యాసిస్తూ వర్తమానాన్నిపూర్తిగా విస్మరించి తన మూర్ఖతకు సిగ్గుపడింది. సిరసించిన ముఖంతో, సిరింకిన నేత్రాలతో ఆత్రంగా గోడవైపు చూసింది. చిన్నముల్లు ఆరుదగ్గర, పెద్దముల్లు పన్నెండు దగ్గర గర్వంగా, నిటారుగా నిల్చున్నాయి. బాధాపూరిత హృదయంతో ఆ రెండు ముళ్లవైపు నిశ్చలంగా క్షణకాలంచూసింది. తన జీవిత పరిధిలో అలాంటి నిటారు గీతకు బదులు వక్రరేఖనే చూడగలిగింది. ఆ ఆలోచన రాగానే, నిత్యగంభీర అయిన సుశీల గజగజ వణికిపోయింది. హృదయకోశంలో తీవ్రమైన అలజడి ప్రారంభమయింది. ఆ భయంకరమైన ఉద్వృతికి తట్టుకోలేక సమీపంలో ఉన్న బల్లను ఆసరాగా పట్టుకొని, లిప్తకాలం కళ్ళు మూసుకొంది. ఆ తర్వాత కళ్ళు తెరిచి, తిరిగి ఆ గడియారం వైపే చూసింది. ఇప్పుడూ రెండు ముళ్ళూ నిటారుగా లేవు. కొంత వక్రత చూపిస్తున్నాయి. అవును. కాలచక్ర భ్రమణంలో, మానవుని జీవన వలయంలో కూడా ఇలాంటి రేఖలు, అనేక స్వరూపాలతో గీయబడి, విచిత్రానుభవాలకు వ్యాఖ్యానాన్ని సూచిస్తాయి. వాటి నిజస్వరూపాన్ని తెలుసుకోలేకనే, మూర్ఖులులాగా విధిని నిందించుతారు. 'ఆఁ. నేనుకూడా అందులో ఒకతెనేగా?' బీటలు వారిన ఆ పెదవుల మీద, కాంతి రహితమైన ఒక్క మందహాసం క్షణకాలం గోచరించి, అప్పుడే అదృశ్యమయింది.

సుశీల తొట్రుపాటుతో టైము చూసింది. ఇంక ఇరవై నిమిషాల వ్యవధిమాత్రమే ఉంది, మద్రాసు ఎక్స్‌ప్రెస్ రావటానికి. ఆనందం, దుఃఖం అన్నీ వివిధాలుగా మనస్సును చీకాకు పెడుతుంటే, తడబడే అడుగులతో, అలమారు దగ్గరికి వెళ్ళి, తలుపు తెచి, ఉదయం భద్రపరిచిన ఉత్తరాన్ని ఆత్రంగా మరొకసారి విప్పి చదవసాగింది. నిజం. రవికాంత్ పదిహేనవ తేదీ సాయంత్రం మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నానని వ్రాశాడు. కాలెండరు వైపు చూసింది. తారీఖు పదిహేనే. బుధవారం. తానేమీ పొరపడలేదు. అయితే, రవికాంత్‌ను సోమవారమే విడుదల చేశారా? తన రవి ఇప్పుడు స్వేచ్ఛాజీవి. ఒక సుదీర్ఘమైన నిశ్వాసం ఆవ్యథిత హృదయంనుండి దూసుకొని, ఆ నిశ్శబ్ద వాతావరణాన్ని క్షణకాలం చలింపజేసింది. అంతలోనే అంతులేని ఆవేదన. ఒక్కసారి కుంగిపోయింది. ఉప్పెనలాగా పొంగే ఆ ద్వంద్వ ప్రవృత్తులను అతి ప్రయాసతో అణచి, చీకటి తెరలు ఆవరించిన ఆ గదిలో జ్యోతి వెలిగించింది.

గది అంతా కాంతిమయంగా ఉంది. కానీ, తన హృదయంలోమాత్రం, అయిదేళ్లనుండి దట్టంగా అలుముకున్న మబ్బు తెరలు వర్షించక పోవడంచేత ఇంకా అంధకారంగానే ఉంది. హృదయం బాధగా మూలిగింది. అలమారు తలుపులు అలాగే తెరిచి ఉన్నాయి. సుశీలకు హఠాత్తుగా ఏమిటో జ్ఞాపకం వచ్చింది. చెదిరిన కాగితాలన్నీ వెదికి, ఒక ఉత్తరం తీసింది. అది రవికాంత్ ఆరు నెలల క్రితం వ్రాసినది. విప్పింది. కన్నీటి మరకలు అక్కడక్కడా అక్షరాలను చెరిపివేయడంచేత అస్పష్టంగా ఉన్నాయి. అయినా, దానిని మరొక సారి చదవాలని ఆ మాతృహృదయం ఆక్రోశించింది.

[తరువాయి 14 వ పేజీలో]

# సంక్రాంతి వధువు

**ఎన్. సి. కేశవరావు**

రావమ్మా నవ్య వధూ!
నవజీవన రాగమధూ!

అరవిచ్చిన పద్మంవలె
విరబూసిన గులాబివలె
విరిసిన దిరిసెన పువువలె
పారిజాత పుష్పంవలె

రావమ్మా నవ్యవధూ!
నవజీవన రాగమధూ!

ముద్దబంతి అందంవలె
ముద్దుగొలుపు చందంవలె
దీపశిఖా దీధితివలె
దివ్యకాంతి సంతతివలె

రావమ్మా నవ్యవధూ!
నవజీవన రాగమధూ!

# విడిపోయిన మబ్బు తెరలు

(7 వ పేజీ తరువాయి)

"పూజ్యురాలైన తల్లికి—

"రవి నమస్కరించి వ్రాయడం. తెలియని అజ్ఞానంలో చేసిన దోషానికి ప్రభుత్వాని కన్నా, కఠినమైన శిక్ష నీవే వేస్తున్నావు. ఏం చెయ్యను? నా బాధ ఎవరితో చెప్పుకోను? వందల మైళ్ళ దూరంగా ఉంటూ, అపరిచితుల మధ్య, ఈ అయిదు సంవత్సరాలూ వాత్సల్యరహితమైన జీవితాన్ని గడుపుతున్నాను. అనాలోచితంగా చేసిన తప్పువల్ల, ఎంత కుమిలిపోతున్నానో నీకేం తెలుసమ్మా! నాకు తెలుసు. నన్ను కన్నకొడుకని చెప్పుకోవటానికి కూడా, నీ మనస్సు తిరస్కరిస్తుంది ఈ పరిస్థితుల్లో. ఎందుకు? నేను చేసిన అపరాధం క్షంతవ్యం కానిది. మన వంశానికి తీరని కళంకం తెచ్చిన పాపిని. కాని, ఈ విశాల ప్రపంచంలో 'నావారు' అని చెప్పుకోవటానికి నీవు తప్ప నా కెవరున్నారు? అమ్మా! వయస్సుకు మించిన హృదయభారాన్ని మోస్తున్నాను. దాని నివృత్తికి నీ పవిత్రమైన పాదసన్నిధే స్థానం. కళ్ళు తెరిచినా, మూసినా నీ పవిత్రమైన మూర్తే కనబడుతుంది.

"ఒక్కసారి ఇక్కడకు రావా, అమ్మా? నిన్ను చూడాలని మనస్సు తపించిపోతూంది. నా ఈ చిన్న కోరికను తప్పక తీరుస్తావని ఆశిస్తున్నాను.

బాష్పాంజలితో ప్రార్థించు నీ పుత్రుడు
రవికాంత్."

ఆ జాలిగొలిపే ఉత్తరం, తాను సుమారు ఒక నెల దినాల వరకు తిరిగి మనిషిని చేయలేక పోయింది. పెదవి విప్పి తన దుఃఖాన్ని ఇతరులతో పంచుకోలేదు. ఆ నిర్జీవమైన గృహంలో, ఏకాంతంగా కుమిలి కుమిలి, నిశ్శబ్దంగా రోదించింది. పుత్రునిపై ప్రేమ ఉన్నా, తన రవిని, ఆ వాతావరణంలో, ఒక జైలునేరస్థుడుగా చూడటానికి సుశీల మనస్సు పూర్తిగా విముఖత చెందింది. అందుకే కఠినంగా ఉండిపోయింది.

ఉత్తరాన్ని యథాస్థానంలో ఉంచేసి, అలమారు తలుపులువేసింది. గతాన్ని పునరావృతం చేసుకోవడంతోనే నిమగ్నురాలైన సుశీల, కాలం ఎంత త్వరగా గడిచిపోయిందో తెలుసుకోలేక పోయింది.

ఇంక పదినిమిషాలు మాత్రమే ఉంది. అప్రయత్నంగా తన దృష్టి గోడకు తగిలించిన భర్త ఫోటో వైపు పడింది. "సుశీలా! ఏదైనా నీ కర్తవ్యాన్ని సక్రమంగా నెరవేర్చు. చేజారిన పుష్పం, జీవితపు బాటలో నిర్దయగా తొక్కి వేయబడి, నామరూపాలు లేక నశించిపోతుంది. తర్వాత చింతించినా ప్రయోజనం శూన్యం." నిర్జీవమైన మూర్తిలోనుండి సజీవమైన సందేశాన్ని పొంది, వెనక్కు తిరిగి తలుపు మూసింది.

మార్గశిరమాసం. ఇంకా చంద్రోదయం కాలేదు. వీధుల్లో అప్పుడే విద్యుద్దీపాలు వెలిగాయి. రోడ్డు చాలా రద్దీగా ఉంది. చల్లని గాలి రివ్వున వీస్తూంది. సుశీల పమిట నిండుగా కప్పుకొని, ఒక్కొక్క అడుగే భారంగా ముందుకు వేసుకొంటూ సాగిపోతూంది. మరుగైన మూర్తి కొరకు ఆవేదనపడే ఆ మాతృహృదయానికి మార్గంలో ఎవరుకానీ, ఏదికానీ గోచరించలేదు. మనస్సంతా ఒకేవస్తువుపై కేంద్రీకృతమయింది. అది తన ప్రియపుత్రుని ముద్దుముఖం. అప్పుడప్పుడు బండివాళ్ల హెచ్చరింపులతో, కారు డ్రైవర్ల విదిలింపులతో వాస్తవిక లోకానికి వస్తూ, అంతలోనే తన ఉనికిని తానే విస్మరిస్తూ ఎట్లా నయితేనేం, రైల్వేస్టేషన్ చేరింది సుశీల.

గుంతకల్లు జంక్షను ఆనాడు మరీ రద్దీగా ఉంది. ఇటు మద్రాసు, బొంబాయి, హైదరాబాదు, హుబ్బళి పోయేబండ్లు, ఇంచుమించు కొద్ది వ్యవధిలో వచ్చి వాటికి ప్రత్యేకించిన ప్లాట్ ఫారంలో ఆగాయి. అది జంక్షన్ కావడంచేత, రైళ్ళు కాసేపు ఆగుతాయి. అయినా ప్రయాణికులకు అదేమిటో విపరీతమైన తొందర. దిగేవారిని దిగనివ్వక, ఒకరినొకరు తోసుకొంటూ ఎక్కుతున్నారు. అలసిన ముఖాలు, నెమ్మదిగా కాళ్ళీడ్చుకొంటూ స్టాల్స్‌వైపు నడుస్తున్నాయి. రకరకాలైన తినుబండారాలు కంపార్ట్‌మెంట్ల దగ్గరికే వస్తున్నాయి. ఒకవైపు వీడ్కోలు సమావేశాలు విషాదంగా ఉంటే, మరోవైపు స్వాగతాలు సంతోషాన్నిస్తూ, వెలుగు నీడలలోని విశిష్టతను సూచిస్తున్నాయి.

సుశీలకు అదంతా అయోమయంగా ఉంది. 'ఎక్కడని రవికొరకు వెదకను?' దిగులుపడింది. అసలే బిడియంగల మనిషి. ఎవరితో మాట్లాడటానికీ ధైర్యం చాలదు. కాలం గడిచిపోతూంది. ఇక లాభంలేదనుకుని ఆటువైపుగా వెళ్లే టి.సి. దగ్గరకు వెళ్లింది.

"బాబూ! మద్రాసు ఎక్స్‌ప్రెస్ ఎక్కడ ఆగుతుందో కాస్త చెబుతారా?"

"మూడవ ప్లాటుఫారానికి వెళ్లమ్మా!" టి.సి. కదిలిపోయాడు. సుశీల టి.సి. చూపిన మార్గం పట్టి గబగబ వెళ్లిపోయింది.

బండివచ్చి అప్పుడే పది నిమిషాలు అయింది. చాలామంది దిగి వెళ్లిపోయారు. గుండెలు దడదడ కొట్టుకోగా, ఆత్రంగా ఒక్కొక్క పెట్టె పరిశీలనగా చూస్తూంది తన చిరంజీవికోసం. మొదటినుండి చివరివరకు రెండు మూడుసార్లు వెదికింది. రవి కనబడలేదు. ప్రాణం ఉసూరుమన్నది. 'నా రవి రాలేదా?' తనను తాను ప్రశ్నించుకొన్నది. 'ఎంత పొరబాటుచేశాను! నేను ఆలస్యంగా వచ్చానుగా? అప్పుడే దిగి ఉంటాడు. అమ్మ వస్తుందని ఎంతో ఆశగా చూసిఉంటాడు. నేను కనబడకపోయేసరికి, పసిబిడ్డ దిగులుపడి వెళ్ళిపోయి ఉంటాడు.' ఎంతో నొచ్చుకొంది సుశీల.

అనిశ్చితాభిప్రాయంతో కాసేపు అక్కడే నిల్చుండి బాధగా వెనక్కు తిరిగింది. కాస్త దూరంలో జనం గుంపులు గుంపులుగా గుమిగూడి ఉన్నారు. సుశీలకు అదేమిటో అర్థంకాలేదు. ఆ విషయం గురించి ఎవరినీ అడగదలుచుకోలేదు. నెమ్మదిగా అడుగులువేసుకొంటూ నడుస్తూంది. ఒక్కొ సందర్భంలో ప్రమేయం లేకుండానే కొన్ని మాటలు చెవుల్లో పడతాయి. అవి ఆలోచనలకు చాలా సన్నిహితంగా ఉండటం చేత ఆ మనోవేదన ఇదమిత్థమని చెప్పలేరు. అదే జరిగింది కూడా ఇప్పుడు. ఒక నడి వయస్కుడు ఛీత్కారం చేసుకొంటూ, ముఖాన్ని అదోలా అసహ్యంగా పెట్టి, "ఛీ! ఇలాంటి బిడ్డ పుట్టినా ఒకటే; చచ్చినా ఒకటే. నావాడైతేనా, అక్కడే చీల్చి పాతేసేవాణ్ని. ఎందుకొచ్చిన జన్మ! శుభ్రంగా కూలీనాలీ చేసుకొని బతకాలికానీ, ఇలామనుష్యుల్నిదోచేయడమేమిటి?" అని తుపుక్కున ఉమ్మేశాడా మహా ప్రబుద్ధుడు.

అర్థంకాని ఒకమనసాలతను అడుగుతున్నాడు, కారణం ఏమిటని?

ఆదే ముఖాన్ని ఇంకా వికృతంగా చేస్తూ ఐదు

## భోగి వెలుగులు

ఎల్లోరా

కోడిపుంజు కొక్కొరొకో
నవ ఉషస్సు మేలుకొలుపు!
భోగిమంట వెలుగులతో
జాగిలికే హాయిగొలుపు!

పసుపుపిట్ట చిన్నిగుండె
పలుకు సరాగాల పిలుపు!
పండుగ కొచ్చిన బావకు
మరదలి మది కొంటెవిరుపు!

నవభావన హృదయాలకు
చక్కెరవిలుకాని పిలుపు!
కొత్త పెళ్ళికూతురులో
మొగ్గతొడుగు కోర్కె కులుకు!

సుధాకరుని రాకతోడ
చీకట్లకు చీవాట్లు!
సంకురాత్రి రాకతోడ
రైతు మనసు బొబ్బట్లు!! •

తిప్పాడా వ్యక్తి.

"దుక్కలాగున్నాడు, బాబూ! పెద్దవాడనుకో నేను. ఇంకా పట్టుమని పదిహేనేళ్లు ఉండవు. ఎంతసేపటినుంచి కన్ను వేశాడో ఆ సేటుపైన! స్టాల్ దగ్గర చా పుచ్చుకొంటున్నాడు. పాపం, ఎప్పుడు జేబు కత్తిరించేశాడో, గప్‌చిప్ మిఠాయి లాగ. చల్లగా జారుకొన్నాడు. ఆ దేవుడు లేడూ? పట్టుకోబట్టి సరిపోయిందికానీ, అంత డబ్బు పోగొట్టుకొని ఏం బాధ పడేవాడో!"

"కాస్త బాబూ! అంత డబ్బుతో ప్రయాణం చేసేవాడు ఎక్కడున్నా భద్రపరుచుకోవాలి. ఈసుడు సమ్మా అని జేబులో ఉంచుకోవడం ఏం బాగుంటుంది? నిర్భయంగా ప్రయాణం చేయటానికి, ఇంకా మనుష్యుల్లో అంతసంస్కారం రాలేదుగా?" ఒక్కసారి తన అనుభవాన్నంతా ఒలకబోస్తూ బదులిచ్చాడు ఆ వృద్ధుడు.

ఆ వ్యక్తి కా సభహ్ ఎత్తిపొడుపుగా తోచిందేమో, చల్లగా తన జేబులు తడుముకొంటూ, నిరసనగా అక్కడినుంచి వెళ్లిపోయాడు.

ఆ సంభాషణ, విమర్శన పుత్ర సమాగమానికి నిరీక్షింపుతున్న ఆ తప్తహృదయాన్ని నిర్దయగా, ఒక్కసారి రసాతలంలోకి తోసివేసింది. గంభీరమైన ఆ ముఖం వెలవెల పోయింది. మస్తిష్కంలో ఇప్పుడు రెండే రెండు విషయాలు మెదులుతున్నాయి. బాలుడు, జేబుదొంగతనం. 'ఆ బాలుడు నా రవికాంత్ కాదుకదా? ఒకవేళ వాడే అయితే?' రెండు చేతులతో ముఖాన్ని మూసుకొంది.

'భగవాన్! నీ సృష్టిని ఏడిపించడమే నీకొక వినోద క్రీడగా ఉంటే, అందులో ప్రియమైన ఆటవస్తువును, నన్నే ఏరి, స్వీకరించావా?' తన దుఃఖం ఆ జన సందోహంలో ఎవ్వరికీ అర్థం కాదు. అర్థంచేసుకోవడానికి కూడా కనీసం ప్రయత్నించరు. పక్కకు తిరిగి చూసింది. ఎలాంటి పరిస్థితుల్లో కూడా తన నెడబాయని నీడ తన ననుసరించే వస్తుంది. అదే తన సర్వంచేసుకో గలదు. జాలిగా నవ్వి, తిరిగి ఆ గుంపువైపే చూసింది. ఎందుకైనా ఒకసారి అక్కడికి వెళ్లి నిజ పరిస్థితిని తెలుసుకోమని వివేకం ప్రోత్సహించింది. కలతచెందిన మనస్సును ఒక్కొక్క అడుగే కదిలించుతూ గమ్యస్థానం చేర్చింది. కానీ, ధైర్యంగా గుంపులోకి దృష్టి సారించలేకపోయింది. ఎలాంటి దృశ్యం చూడాలో, ఎలాంటి నిష్ఠురపు మాటలు వినాలో అని అవ్యక్తమైన ఆవేదనతో శరీరమంతా గజగజ వణికిపోతుంటే అవసరపడన అయి, సుశీల అల్లంత దూరంలో నిల్చుండిపోయింది.

"క్షమించండి. అది నా ధర్మం. ప్రతిఫలం అపేక్షించి ఈ సహాయం చేయలేదు. పెద్దలను తిరస్కరించినందుకు మిమ్మల్ని మరొకసారి క్షమాపణ వేడుకొంటున్నాను."

విద్యుత్తు శరీరమంతా ప్రవహించినట్లయింది సుశీలకు. ఆ గొంతు చిరపరిచితమైనది, ప్రియమైందికూడా. కొన్ని సంవత్సరాలనుండి తనకా మధురిమ కరువయింది. తత్తరపాటుతో సుశీల గుంపులోకి తొంగిచూసింది. సేట్‌జీ పక్కన నిల్చున్నాడు కళకళలాడే ముఖంతో ఒక బాలుడు. ఇంచుమించు పదహారు పదిహేడేళ్లుండవచ్చు. చూపులు చాలా ప్రశాంతంగా ఉన్నాయి. అవి దేనికోసమో అన్వేషిస్తున్నాయి. అక్కడినుండి ఎంతో త్వరగా వెళ్లిపోవాలనుకొంటున్నాడు. కానీ అందరి సమక్షంలో తను కృతఘ్నుల జాబితాలో చేరటానికి సేట్‌జీ మనస్సు పూర్తిగా వ్యతిరేకించింది. నిసల్తైన దొంగను పట్టుకొని తన డబ్బును తన కప్పగించాడు పైసలతో సహా. కుర్రవాడిమీద అపారమైన వాత్సల్యం, ప్రేమ అతనిలో తొంగిచూశాయి. హృదయపూర్వకంగా అతన్ని సంతోషపెట్టబోయాడు, ఒక పచ్చనోటుతో. కానీ అతడు ధర్మయుక్తంగా తిరస్కరించాడు. సేట్‌జీ మనస్సు కలుక్కుమంది. అక్కడ సమావేశమైన పెద్దమనుష్యులు కూడా ప్రోత్సహించారు.

"తప్పులేదు, నాయనా! ప్రేమతో ఇస్తున్నాడు. స్వీకరించు." కృతజ్ఞతతో కూడిన కంఠాలు అనేకం పలికాయి. కానీ, ఆ బాలుడు ఏ విధమైన ఉత్సాహం చూపలేదు. కనీసం దాని వైపు కూడా చూడలేదు. అతని చూపులు ఎక్కడో ఉన్నాయి.

సుశీల గుంపుకు చాలా సమీపంగా వచ్చి నిలుచుంది. సేట్‌జీ పక్కన ఉన్న బాలుణ్ణి గుర్తుపట్టింది. ఒకప్పుడు తన హృదయాన్ని తీవ్రంగా గాయపరిచి శౌర్యదీగా వెళ్లిన అనుంగు పుత్రుడు రవికాంత్! విషయాన్ని సంభాషణలో అర్థం చేసుకొంది. తన తపస్సు ఫలించింది. పవిత్రమైన మూర్తి కొరకు అన్వేషించిన రవికాంత్ చూపులుకూడా ఫలించాయి. సుశీల రెండు చేతులూ చాచింది. మరుక్షణంలోనే ఆ చేతుల్లో వాలిపోయాడు రవికాంత్. సుశీల హృదయంలో గుప్తంగా భద్రపరిచి ఉన్న కన్నీటి కలశం బద్దలయింది. ప్రేక్షకులు నివ్వెరపోయారు. సేట్‌జీ ఆనందాశ్రువులు రాల్చాడు.

"పుణ్యాత్మురాలు. యోగ్యుడైన పుత్రుడు." ఎవ్వరిదో ఓ కంఠం గుంపులోనుండి దూసుకొని సుశీల వీనులకు విందు కలిగించింది. మరొకసారి పుత్రుణ్ణి గాఢంగా హృదయానికి హత్తుకొంది. ఇన్నేళ్లుగా పొందిన మానసిక క్లేశమూ, ఆ తల్లీబిడ్డల హృదయాలలోనుండి ఇట్టే దూదిపింజెలా గాలికి తేలిపోయింది. ఆ స్థలంలో ఇప్పుడు పరిపూర్ణమైన తృప్తి విశ్రమిస్తోంది.

మెల్లగా సుశీల కళ్లు తెరిచింది. ఇంకా రవి తన హృదయానికి అంటుకొనిపోయి ఉన్నాడు. ప్రేమగా శిరస్సు నిమురుతూ ముద్దుపెట్టుకొంది. సుధాసదృశమైన ఆ హస్తాలలో సేద తీర్చుకొంటున్న రవి ఇతర ప్రపంచంతో సంబంధం లేనట్లు ఉండిపోయాడు.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
పాఠకులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
అందజేస్తున్నాము
ఎడిటర్

సేట్‌జీ ఆఖరిసారిగా సుశీల ముందు తన కోర్కె వెలిబుచ్చాడు. సుశీల కృతజ్ఞతా పూర్వకంగా తన రెండుచేతులూ ఎత్తి అతనికి నమస్కరించింది. "బాబూ! ఇలాంటి పుణ్యదినంకోసమే నా అంతులేని నిరీక్షణ ఎంతో దుఃఖమయంగా సాగింది. దైవం అనుగ్రహించాడు. నా ప్రార్థన నెరవేరింది. నా చిరంజీవి నాకు దక్కాడు. పెద్దలు, సర్వమూ తెలిసినవారు. ఆదర్శమైన పౌరుడుగా తన విధ్యుక్తధర్మం ఈ దినం, ఈ రూపంలో నెరవేర్చాడు. మీ పారితోషికానికి నేనెంతో కృతజ్ఞురాలిని. కానీ... తిరస్కరిస్తున్నందుకు నన్ను, నా రవిని మీరు క్షమిస్తారని ఆశిస్తున్నాను. ఇంతకన్నా విలువకలిగినది మీ దగ్గరనుండి పొందాలని ప్రాంజలిసయి ప్రార్థిస్తున్నాను. అదే మీ ఆశీర్వాదం. నా రవి ఉజ్జ్వల భవిష్యత్తుకు శ్రీరామ రక్షగా తోడై ప్రకాశిస్తుంది."

తల్లీ కొడుకులు ఇద్దరూ చేయెత్తి అతనికి నమస్కరించారు. సేట్‌జీ మనస్సులో ఏమిటో అస్పష్టంగా అనుకొని, వారిద్దరినీ హృదయపూర్వకంగా ఆశీర్వదించాడు.

సుశీల రవికాంత్ భుజంపై చేయివేసుకొని, ఆ స్థలంనుండి కదిలింది మెరిసే కళ్లతో. పక్కనుండే, సేట్‌జీని పిక్‌పాకెట్ చేసిన బాలుణ్ణి పోలీసులు పట్టుకు వెళ్లుతున్నారు. సుశీల ఆనంద లహరిలో ఒక రాయి విసిరినట్లయింది. దైవ ప్రసాదంలోని నిశ్చలత చెదిరిపోగా, వేగంగా అడుగులు వేసుకొంటూ ప్లాటుఫారం దాటి రోడ్డుపైకి వచ్చింది.

అప్రయత్నంగా తల ఎత్తి ఆకాశంలోకి చూసింది. అప్పుడే మబ్బుల్లోనుండి చంద్రుడు పూర్ణకళతో బయటికి వచ్చి, సుశీలకు స్వాగత వచనాలు పలికాడు. క్షణకాలం నిశ్చలంగా ఆ చంద్రుణ్ణే చూస్తూ ఉండిపోయింది. రెండు కన్నీటి బిందువులు ఆమె చెంపలను మృదువుగా స్పృశించాయి. అవి ఆనందాశ్రువులు. ★